Follow: @ANNTELUGU
REGISTERED NUMBER APTEL/2014/58382
06-01-2026
ANN తెలుగు
# మహా పత్రిక
తిరుపతి, హైదరాబాద్ | సంపుటి- 23 | సంచిక- 12 | పేజీలు-04 | వెల-రూ.6
PUBLISHED FROM TIRUPATI | HYDERABAD | మంగళవారం | WWW.EPAPER.MAHAADAILY.COM



## 18న మేడారంకు ముఖ్యమంత్రి

### రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ
### 28 నుండి మేడారం మహా జాతర.. పోస్టర్లు ఆవిష్కరణ

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న మేడారం వెళ్లనున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మహా జాతరకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవార్ల గద్దెల పునరుద్ధరణతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. వేలాది మంది భక్తులు నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పునరుద్ధరణ కార్యక్రమం ఉంటుంది. అసెంబ్లీలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ ఆహ్వాన పత్రికలను అందించారు. మేడారం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.230 కోట్లు కేటాయించింది. సోమవారం మేడారం జాతర పోస్టర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 28 నుండి 31వరకు మేడారం మహాజాతర జరగనుంది. జాతరను కోటిమందికి పైగా దర్శించుకోనున్నారు.

**టాప్ న్యూస్**



### బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ నుంచి తోకముడిచారు
- ప్రశ్నోత్తరాలను జారుకున్నారు
- మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవా

02



### ఎవరైనా పార్టీలు పెట్టుకోవొచ్చు
- బీజేపీ చీఫ్ రామచందర్ రావు
- కవిత పార్టీతో మాకేం నష్టం లేదు

02



### రాశికి అనసూయ సారీ
- రాశిఫలాలపై షాక్

02



### తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు
- కొత్తగా అడ్ హక్ కమిటీలు
- త్వరలోనే శాశ్వత కమిటీలను ఏర్పాటు

వివరాలు 2లో



### ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు బిగ్ రిలీఫ్
విచారణ అవసరం లేదన్న సుప్రీంకోర్టు

వివరాలు 2లో



### కోనసీమ గ్యాస్ లీకేజీ
రంగంలోకి దిగిన మంత్రులు

వివరాలు 2లో

# కవిత.. కాళిలా విజృంభణ

## కౌన్సిల్‌లో బీఆర్ఎస్‌పై ప్రశ్నాస్త్రాలు
### పదేళ్ల వైఫల్యాలు కడిగిపారేసిన నేత
- ఏంపీకి కట్టలు కట్టారని నేషనల్ పాలిటిక్స్ లోకి పోయిండ్రు
- బీఆర్ఎస్ తో నాది ఆస్తుల పంచాయతీ కాదు ఆత్మ గౌరవ పంచాయతీ
- వ్యక్తిగా వెళ్తున్నా.. శక్తిగా వస్తా.. నా రాజీనామా ఆమోదించండి
- త్వరలో రాజకీయ పార్టీ.. బావోద్వేగంతో కవిత కంటతడి

(హైదరాబాద్ - మహా)

కౌన్సిల్ లో కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ దుమ్ముదులిపారు. నాయకత్వానికి వాతలు పెట్టారు. పదేళ్ళ వైఫల్యాలను కాళిలా విజృంభించి ఎండగట్టారు. అవినీతి, బీఆర్ఎస్ పార్టీలో నియంతృత్వం, నాయకత్వ పోకడలు, ఉద్యమకారులకు అన్యాయం, 2014 అధికారంలోకి వచ్చిన నాటినుండీ కవితపై చేసిన కుట్రలు, ప్రాజెక్టులు.. అన్నీ ప్రతీ అంశాన్ని లేవనెత్తి ప్రజల ముందుంచారు. జనం బాట ప్రారంభించిన నాటి నుండి కవిత లేవనెత్తుతున్న ప్రశ్నలు ప్రజల్లోకి బాగా వెళ్తూ చర్చ జరుగుతుండగా, కౌన్సిల్ లో వీటిని మించి బీఆర్ఎస్ వైఫల్యాలను సంపూర్ణంగా కడిగిపాడేశారు. కుట్రలు ప్రస్తావించి.. ఇక బీఆర్ఎస్ పనైపోయిందని, కొత్తశక్తిగా తానొస్తున్నానని తేల్చిచెప్పారు. ఉరిశిక్ష వేసే ఖైదీకి కూడా ఆఖరి కోరిక ఏంటో అడుగుతారు.. కనీసం నాకు షోకాజ్ నోటీసు కూడా ఇవ్వకుండా అప్పటికపుడు ఓ కమిటీని పుట్టించి నన్ను బహిష్కరించారంటూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. కవిత మరో షర్మిల' అంటూ తీసిపారేసిన చాలా మందికి ఆమె పెడుతున్న వాతలతో బావురుమంటున్నారు. రాజ్యాంగ స్ఫూర్తి, నైతికత లేని పార్టీ బీఆర్ఎస్... నైతికత లేని బీఆర్ఎస్ నుంచి బయటకు రావటం సంతోషంగా ఉంది... పార్టీ నుంచి నన్ను కుట్ర చేసి బయటకు పంపారు... కనీసం నోటీసులు ఇవ్వకుండా, వివరణ అడగకుండా సస్పెండ్ చేశారు... మా ఇంటి దేవుడు లక్ష్మీ నరసింహా స్వామి మీద, నా పిల్లల మీద ఒట్టు... నాది ఆస్తుల పంచాయితీ కాదు... ఆత్మగౌరవం కోసమే నా పోరాటం... తెలంగాణ పోరాటంలో నేను లేనా..? రాష్ట్ర సాధనలో నా పాత్ర ఏమీ లేదా..? అన్న ప్రశ్నలు సూటిగా సంధించారు.

**కేసీఆర్‌పై కక్షతో బీజేపీ నన్ను జైలులో పెట్టింది**

శాసనమండలిలో కల్వకుంట్ల కవిత కంటతడి పెట్టుకున్నారు. ఛైర్మన్ ప్రత్యేక అనుమతితో మాట్లాడిన కవిత ఇదే తన చివరి ప్రసంగం అని భావోద్వేగానికి గురయ్యారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని, బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానని శపథం చేశారు.

మిగతా 2లో



### రాజకీయపార్టీగా జాగృతి

తెలంగాణలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందన్నారు. ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల కోసం పని చేస్తానని స్పష్టం చేశారు. 'అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీ కోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతాను. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నాను.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తాను.' అని కవిత మాట్లాడారు.



# ఇదీ పవన్ అంటే

## చొప్పదండి ఎమ్మెల్యేకి పవన్ ఫోన్
- 48 గంటల్లోనే కొండగట్టు గిరిప్రదక్షిణపై దృష్టి పెట్టిన పవన్ కళ్యాణ్
- ఎమ్మెల్యే విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన పవన్
- సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని ఎమ్మెల్యేకు సూచన..
- ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.
- రెవెన్యూ, ఫారెస్ట్,ఎండోమెంట్ అధికారులతో గిరిప్రదక్షిణ ప్రాంతం పరిశీలన..

(కరీంనగర్ -మహా)

కొండగట్టు పర్యటనకు వచ్చి వెళ్ళిన 48 గంటల్లోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. రాజకీయనాయకుల్లో తానెంతో స్పెషలో ప్రూవ్ చేశారు. కొండగట్టు లో గిరి ప్రదక్షిణపై ఎమ్మెల్యే సత్యం వినతితో సానుకూల అడుగులు పడ్డాయి. మహిమాన్విత క్షేత్రంగా మరింత వెలిగేలా అంజన్న క్షేత్రం అభివృద్ధికి పవన్ కళ్యాణ్ నడుంబిగించారు . సోమవారం పవన్ కల్యాణ్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఫోన్ చేసి మాట్లాడారు. గిరిప్రదక్షిణపై సాధ్యసాధ్యాలు అధ్యయనం చేయాలని సూచించారు. దీంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి కొండగట్టు క్షేత్రాన్ని సందర్శించి గిరి ప్రదక్షణపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనలతో వెంటనే జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ ఫారెస్టు దేవాదాయ శాఖ అధికారులతో కలిసి వెళ్లి గిరి ప్రదక్షణ చేసే ప్రాంతాన్ని సందర్శించారు. మౌలిక సౌకర్యాలు ఏమేమి అవసరమో వాటిపై క్షుణ్ణంగా పర్యవేక్షణ జరిపారు. వాటన్నింటినీ అంచనా వేసి త్వరలో నివేదిక సమర్పించనున్నారు.

**48 గంటలు గడవకముందే స్పందించిన పవన్ కళ్యాణ్**

రెండు రోజుల క్రితం కొండగట్టు లో పర్యటించిన పవన్ కళ్యాణ్ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. టీటీడీ నిధులతో హనుమాన్ మాలవిరమణ మండపం, వాయుపుత్ర సదన్ వసతి గృహాలకు ఆయన భూమి పూజ చేశారు. కొండగట్టు గిరి ప్రదక్షిణ అంశాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. గిరిప్రదక్షిణలో నిత్యం వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారని, దానిపైన కూడా దృష్టి పెడితే బాగుంటుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కోరారు.. దీంతో సభ వేదికపైనే గిరిప్రదక్షిణకు తప్పకుండా సహాయం చేస్తానని, అవసరమైతే కరసేవ కూడా చేస్తానంటూ ఆయన ప్రకటించారు.

మిగతా 2లో



### కూర్చొని మాట్లాడి తేల్చుకోండి
- తెలుగు రాష్ట్రాల నీటి పంచాయితీపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- మధ్యవర్తిత్వం పరిష్కరించు కోవాలని సూచన
- కేసు విచారణ 12 కు వాయిదా

02

## కాంగ్రెస్ వచ్చాకే సీమ లిఫ్ట్ ఆగింది: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, మహా:** పోలవరంనల్లమల సాగర్‌ను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చూపిస్తున్న లేఖకు దీనికి సంబంధం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పోలవరంనల్లమల ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)కు లేఖ రాసినట్టుగా వెల్లడించారు. తమ అభిప్రాయంతో జీఆర్ఎంబీ కూడా సమర్థించిందన్నారు. పోలవరంనల్లమల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తోందని ఉత్తమ్ తెలిపారు. సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సూచించామన్న ఆయన ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని చెప్పారు. అసెంబ్లీ విరామ సమయంలో

మిగతా 2లో



## సామరస్యంగా పరిష్కరించుకుందాం
### జల వివాదాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి, మహా :** తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారు. ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన, రెండు రాష్ట్రాల మధ్య ఉండాల్సిన బంధం మ, భవిష్యత్తు లక్ష్యాలపై కీలక ప్రసంగం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు, విభజన సమస్యల కంటే సయోధ్యే ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కాళేశ్వరం కట్టినా నేను

మిగతా 2లో

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్
- కాంగ్రెస్ లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు
- తుమ్మల సారథ్యంలో.. పీసీసీ చీఫ్ సమక్షంలో
- సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన మెచ్చి కాంగ్రెస్ లో చేరాం - కార్పోరేటర్లు



**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ అధిష్టానానికి మరో భారీ షాక్ తగిలింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఐదుగురు మహిళా కార్పొరేటర్లు రాజీనామా చేశారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. వీరికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హస్తం కండువాలు కప్పారు. ఖమ్మంలో కాంగ్రెస్సు నామీతో అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులే గెలవగా, ఖమ్మం సిటీలోనూ తుమ్మలకు భారీ ఆధిక్యం లభించింది. ఇపుడు కార్పోరేషన్ ఎన్నికల ముంగిట మిగిలిన కార్పోరేటర్లు కూడా హస్తానికి జై కొడుతున్నారు. 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మి, 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32వ డివిజన్ కార్పొరేటర్ దోనవన్ సరస్వతి, 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి లు కాంగ్రెస్ లో చేరారు. ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు సమర్థవంతమైన నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని కార్పొరేటర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ వారిని అభినందించారు.

## రాశికి అనసూయ సారీ

**రాశిఫలాలపై షాక్**

**మహా:** ఓ టీవీ కార్యక్రమంలో తనపై యాంకర్ అనసూయ చేసిన 'రాశి గారి ఫలాలు' అనే డబుల్ మీనింగ్ డైలాగ్ ప్రయోగం పై రాశి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాశికి అనసూయ క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. తన తప్పును అంగీకరిస్తూ క్షమాపణ చెబుతున్నానని వెల్లడించారు.

## బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ నుంచి తోకముడిచారు

ప్రశ్నిస్తామని జారుకున్నారు

మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవా

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ శాసనసభ్యులు తోక ముడిచారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని చెప్పిన ప్రతిపక్షం అసెంబ్లీ నుంచి జారుకుందని ఆయన ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీరాలు పలికారని అన్నారు. సభాపతిని అవమానపరిచేలా వారు వ్యవహరించినందుకు వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారని అన్నారు. కానీ ఇప్పుడు మాత్రం సభలో కనిపించడం లేదని విమర్శించారు. శాసనసభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ప్రతిపక్షానికి అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ బయట మాట్లాడటమేమిటని ఆయన ప్రశ్నించారు.

## కవిత.. కాళిలా విజృంభణ

(మొదటిపేజీ తరువాయి)

తన రాజీనామాను ఆమోదించాలని మండలి ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామన్నారు కవిత. అప్పటి నుంచి ఇక తనపై ఆంక్షలు మొదలైనట్టుగా తెలిపారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు మాట్లాడుతున్నట్టుగా చెప్పారు. బీఆర్ఎస్‌లో తనకు ఏ బాధ్యత ఇచ్చినా మనస్ఫూర్తిగా పనిచేసినట్టుగా కవిత గుర్తుచేసుకున్నారు. పార్టీలో ప్రశ్నిస్తే తనపై కక్షగట్టారన్నారు. అక్కడ అంతర్గత ప్రజాస్వామ్యం లేకుంటే ఇక రాష్ట్రంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పార్టీలో తనకు ఘోర అవమానాలు జరిగాయన్నారు. ఈడీ, సీబీఐలతో పోరాడే సమయంలో పార్టీ, పార్టీ నేతలు తనకు అండగా నిలవలేదన్నారు. కేసీఆర్‌పై కక్షతో బీజేపీ తనను జైలులో పెట్టిందని వ్యాఖ్యానించారు.

**బీఆర్ఎస్ పార్టీలో రాజ్యాంగం పెద్ద జోక్**

'కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? హరీశ్ రావు అవినీతి పరుడు. బీఆర్ఎస్ పార్టీలో రాజ్యాంగం పెద్ద జోక్. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదు. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా నన్ను సస్పెండ్ చేశారు. నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తున్న బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు. ఆత్మ గౌరవ పంచాయితీ.' అని కవిత వ్యాఖ్యానించారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా అని కల్వకుంట్ల కవిత అన్నారు. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగిందని ఆరోపించారు. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికి మునిగిపోయాయని చెప్పారు. ఇసుక దందాల కోసమే నేరెళ్ల దురాగతం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవడం అవమానకరం అని చెప్పారు.

## ఎవరైనా పార్టీలు పెట్టుకోవొచ్చు

బిజెపి చీఫ్ రామచందర్ రావు

కవిత పార్టీతో మాకేం నష్టం లేదు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానన్న ప్రకటనపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చని, కేఏ పాల్ కూడా ఒక పార్టీ స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నదని కవిత చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, అది వారి కుటుంబానికి సంబంధించిన విషయమని అన్నారు. ఆమె పార్టీ పెట్టడం వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రామచందర్ రావు ఖండించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికీ ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. పలు రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. పారదర్శకత లేని పథకాలే కాంగ్రెస్ పార్టీకి కావాలని ఆయన విమర్శించారు.

# కూర్చొని మాట్లాడి తేల్చుకోండి

తెలుగు రాష్ట్రాల నీటి పంచాయితీపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మధ్యవర్తిత్వం పరిష్కరించుకోవాలని సూచన.. కేసు విచారణ 12 కు వాయిదా



**న్యూఢిల్లీ, మహా :** దశాబ్దాలుగా సాగుతున్న తెలుగు రాష్ట్రాల జల జగడం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం గడప తట్టింది. పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకున్న వివాదం సోమవారం సుప్రీంకోర్టులో విచారణ రసవత్తరంగా సాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం అనే కొత్త మార్గాన్ని సూచించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు రాష్ట్రాల వాదనలు విన్న న్యాయస్థానం, కేవలం న్యాయపరమైన పోరాటాల కంటే పరస్పర చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే శ్రేయస్కరమని అభిప్రాయపడింది.

**మా వాటాకు గండి పడుతుంది - తెలంగాణ వాదన**

తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తన వాదనలను బలంగా వినిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరద జలాల వినియోగం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విభజన తర్వాత ఏర్పడిన కొత్త రాష్ట్రంగా తెలంగాణకు తన నీటి అవసరాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టును చేపడుతోంది. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. అంతే కాకుండా ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని, లేని పక్షంలో తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన మధ్యంతర ఉపశమనాన్ని కోరారు.

**మా భూభాగంలో ప్లాన్ చేసుకుంటే తప్పేంటి? : ఏపీ కౌంటర్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి గట్టిగా బదులిచ్చారు. ఈ ప్రాజెక్టు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని, ఇది జాతీయ ప్రాజెక్టు కాదని, కేవలం రాష్ట్ర అవసరాల కోసం చేస్తున్న ప్లానింగ్ మాత్రమేనని ఏపీ వాదించింది. తెలంగాణ కూడా గోదావరిపై వేర్వేరు ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏపీ తరఫున మరో న్యాయవాది జగదీప్ గుప్తా కోర్టుకు వివరించారు.

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు- మూడు పరిష్కార మార్గాలు**

ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ సూర్యాకాంత్ కొన్ని కీలకమైన ప్రశ్నలు అడిగారు. ప్రాజెక్టు ఇంకా ప్లానింగ్ దశలోనే ఉన్నప్పుడు అభ్యంతరాలు ఎందుకు, ఒక వేళ ప్లానింగ్ డాక్యుమెంటేషన్ విఫలమైతే ఏపీ నిధులే వృథా అవుతాయి కదా, అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నిర్మించే సమయంలో పరివాహక ప్రాంత రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం అవసరమని సీజేఐ సూచించారు. ఈ చిక్కుముడి విప్పడానికి సుప్రీంకోర్టు మూడు ప్రధాన పరిష్కారాలను ఇరు రాష్ట్రాల ముందు ఉంచింది.

**సివిల్ సూట్ ఫైల్ :**

సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ద్వారా రావాలని సూచించింది.

**కేంద్ర కమిటీకి అధికారాలు :**

ఇప్పటికే కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీకి తెలంగాణ అభ్యంతరాలను పరిశీలించే అధికారం ఇవ్వడం. అవసరమైతే ప్రాజెక్టును నిలిపి వేసే నిర్ణయాధికారాన్ని కూడా ఆ కమిటీకి అప్పగించడం

**మధ్యవర్తిత్వం:**

ఇరు రాష్ట్రాలు కూర్చొని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం

జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి న్యాయపరిధి ఉంటుందని గుర్తు చేస్తూ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం వెతకాలని సీజేఐ కోరారు. అయితే సుప్రీంకోర్టు సూచించిన ఈ ప్రతిపాదనలపై తమ నిర్ణయాన్ని తెలియజేయడానికి తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది.

# ఇదీ పవన్ అంటే



(మొదటిపేజీ తరువాయి)

తగిన నిధులు మంజూరు చేస్తానని అందరం కలిసి గిరిప్రదక్షిణకు ముందు కదులుదామని స్పష్టం చేశారు. సానుకూలంగా స్పందించి గిరిప్రదక్షిణకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. కొండగట్టు నుంచి పవన్ కళ్యాణ్ వెళ్లి 48 గంటలు కాకముందే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు పవన్ కళ్యాణ్ ఫోన్ చేశారు..గిరిప్రదక్షిణ అంశాన్ని ప్రస్తావించి దానికి సంబంధించిన సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయాలని ఇందుకు జిల్లా అధికారులతో మాట్లాడాలని సూచించారు. వసతులు సౌకర్యాలపై నివేదిక పంపాలని కోరారు. తన పర్యటనను విజయవంతం కావడానికి కృషిచేసిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

**రంగంలోకి జగిత్యాల జిల్లా కలెక్టర్..**

పవన్ కళ్యాణ్ ఫోన్ చేయడంతో వెంటనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫోన్ చేశారు. గిరి ప్రదక్షణ సర్వే రిపోర్టు తయారు చేయాల్సిందిగా కలెక్టర్ ను సత్యం కోరారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రెవెన్యూ, ఫారెస్ట్, ఎండోమెంట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రాంతాన్ని సందర్శించారు త్వరలో పూర్తి స్థాయి నివేదిక రూపొందించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ద్వారా పవన్ కళ్యాణ్ కు అందించనున్నారు. కొండగట్టు గిరిప్రదక్షిణ రహదారి, పార్కింగ్ సదుపాయం, తాగునీరు వాష్రూమ్స్ ఏర్పాటు చేయనున్నారు. గిరి ప్రదక్షిణ ప్రాంతంలో హనుమాన్ కు సంబంధించిన భక్తి పాటలతో మ్యూజిక్ సిస్టం కూడా ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నారు. కొండగట్టు క్షేత్రం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేలా గిరిప్రదక్షిణ వడివడిగా అడుగులు పడడంతో హనుమాన్ భక్తుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గిరి ప్రదక్షణతో మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది కొండగట్టు పుణ్యక్షేత్రానికి. రాష్ట్రవ్యాప్తంగా మరింత మంచి గుర్తింపు రానుంది భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉంది. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టడంపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.. త్వరలోనే నివేదిక పవన్ కళ్యాణ్ కు అందజేస్తామని మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కొండగట్టు ఇక మరింత మహత్తర క్షేత్రంగా వర్ధిల్లుతుందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.

**గిరి ప్రదక్షణ ప్రణాళిక ఇది..**

- గిరిప్రదక్షిణ రహదారి మొత్తం పొడవు - 6 కిలో మీటర్లు
- ఇందులో 3 కిలోమీటర్లు ఘాట్ రోడ్, మిగతా మార్గం మట్టి రోడ్డు
- 50 ఫీట్ల వెడల్పుతో రహదారి నిర్మాణానికి ప్రణాళిక
- 30 ఫీట్ల రోడ్డు, 20 ఫీట్ల ఫుట్ పాత్ నిర్మాణంపై అధ్యయనం
- భక్తుల సౌకర్యార్థం లైటింగ్, పార్కింగ్ సదుపాయాల కల్పన
- 1150 మీటర్ల రహదారి ఫారెస్ట్ పరిధిలోకి వస్తుందని గుర్తింపు
- గిరిప్రదక్షిణకు ఫారెస్ట్ శాఖ పూర్తి సహకారం ఇస్తుందని డీఎఫ్ఓ స్పష్టం
- ఫారెస్ట్ భూమికి బదులుగా ఎండోమెంట్ భూమి ఇచ్చే ప్రతిపాదన..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు బిగ్ రిలీఫ్

విచారణ అవసరం లేదన్న సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మహా :** సుప్రీంకోర్టులో మాజీ మంత్రి హరీష్ రావుకు భారీ ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు విచారణకు అనుమతించాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. విచారణ అవసరం లేదని చెప్పింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు పేరు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. హరీష్‌ను ప్రతివాదిగా పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణ జరిపింది. తాజాగా జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ చేసింది. సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్ర రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలను వినిపించారు.

మాజీ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు సీనియర్ పోలీసు అధికారి రాధాకిషన్ రావు తన ఫోన్ కాల్స్‌ను ట్యాపింగ్ చేశారని చక్రధర్ గౌడ్ డిసెంబర్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు హరీష్‌రావు, ఆయన వ్యక్తిగత సహాయకుడు వంశీ కృష్ణ, అనేక మందిపై కేసు నమోదు చేశారు. దీనిపై హరీష్ రావు హైకోర్టు వెళ్లారు. తనపై వచ్చిన అభియోగాలు నిరాధారమైనవని, ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని కోరారు. హరీష్ రావుపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చుతూ హైకోర్టు మార్చి 2025లో తీర్పు ఇచ్చింది. తరువాత చక్రధర్ గౌడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు, కానీ హైకోర్టు తన నిర్ణయాన్ని రద్దు చేయడానికి నిరాకరించింది. అయినప్పటికీ ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసును జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించింది. హైకోర్టు ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. హరీష్ రావు, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు క్వాష్ చేయగా అందులో జోక్యం చేసుకోలేమని, విచారణ అవసరం లేదని పిటిషన్లను కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## కోనసీమ గ్యాస్ లీకేజీ రంగంలోకి దిగిన మంత్రులు

**అమలాపురం, మహా:** కోనసీమ జిల్లా, మలికిపురం మండలంలోని ఓఎన్జీసీ డ్రిల్ సైట్‌లో గ్యాస్ లీకై భారీగా మంటలు చెలరేగడంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అచ్చెన్నాయుడు ఈ ఘటనపై సమీక్ష జరిపారు. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దీనిపై మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ కూడా స్పందించారు. ఆయన కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓఎన్జీసీ అధికారులతో మాట్లాడారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఓఎన్జీసీ నిపుణులతో సమన్వయం చేసుకుని మంటలను వీలైనంత త్వరగా అదుపులోకి తీసుకురావాలని సూచించారు. గ్యాస్ ప్రభావం ప్రజలపై పడకుండా ముందుజాగ్రత్తగా అందరికీ మాస్కులు పంపిణీ చేయాలని కూడా ఆయన ఆదేశించారు.

## సామరస్యంగా పరిష్కరించుకుందాం

**జల వివాదాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

(మొదటిపేజీ తరువాయి)

ఏనాడూ అభ్యంతరం చెప్పలేదు. గోదావరి జలాలను తెలంగాణ వాడుకుంటే తెలుగు ప్రజలకే మేలు జరుగుతుందని భావించాను అని ఆయన పేర్కొన్నారు. నీటి వినియోగం విషయంలో రాష్ట్రాల మధ్య గొడవలు కాకుండా, వనరులను సమర్థవంతంగా వాడుకోవాలన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. జల వనరుల విషయంలో నదుల అనుసంధానం జరగాల్సి ఉందన్నారు. గంగా కావేరి నదుల అనుసంధానం జరగాలని, తద్వారా దేశమంతా సస్యశ్యామలం కావాలని చంద్రబాబు కోరారు. తెలుగు రాష్ట్రాలు నీటి గొడవల్లో చిక్కుకోకుండా, పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తెలుగు ప్రజలు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అగ్రగామిగా ఉండాలన్నదే తన తపన అని ఆయన అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే తెలుగు జాతి అత్యంత శక్తివంతమైన జాతిగా ఎదగాలి. విద్వేషాలతో సమయాన్ని వృథా చేసుకోకుండా, సమైక్యతతో అభివృద్ధి పథంలో పయనిద్దామని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఉండాల్సింది సయోధ్య కానీ విద్వేషాలు కాదు. జల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి. అభివృద్ధిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోటీ పడాలి తప్ప, ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకోకూడదని చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పినట్లయింది.

**రేవంత్ వ్యాఖ్యలపై స్పందించని బాబు**

కృష్ణా జలాల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను చంద్రబాబుకు రిక్వెస్ట్ చేస్తేనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయిందని ప్రకటించారు. అదే సమయంలో ఒక్క చుక్క కూడా ఏపీ వాడుకోకుండా చూస్తామని సవాల్ చేశారు. దీంతో రాజకీయ దుమారం రేగింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జగన్ హయాంలోనే ఆగిపోయిందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటన ఇచ్చింది. ముఖ్యమంత్రి మాత్రం ఈ అంశంపై నేరుగా స్పందించలేదు. రెండు రాష్ట్రాలు వనరుల్ని సమర్థంగా వాడుకోవాలన్నదే తన అభిమతమని ఆయన చెబుతున్నారు. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయడంలేదు. గోదావరిపై కొత్త ప్రాజెక్టులు కట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం కడుతున్న ప్రాజెక్టులపై తెలంగాణ నేతలు, రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత వస్తోంది. ఏపీ జల దోపిడీ చేస్తోందని ఆరోపిస్తోంది. దీంతో ఈ జల వివాదం అంతకంతకూ పెరిగి పెద్దదవుతోంది.

## 10 లక్షల మంది విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు

**తమిళనాడు సీఎం స్టాలిన్ కొత్త పథకం**

**మహా:** తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించింది. 'ఉలగం ఉన్ కైగలిల్' (ప్రపంచం మీ చేతుల్లో) అనే పేరుతో చేపట్టిన ఈ పథకం తొలి దశను ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రారంభించారు. సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులను డిజిటల్‌గా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం మొత్తం 20 లక్షల ల్యాప్‌టాప్‌లను రెండు దశల్లో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి దశలో 10 లక్షల మంది విద్యార్థులకు వీటిని అందజేస్తారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, మెడికల్, లా, అగ్రికల్చర్ కళాశాలలతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ల్యాప్‌టాప్‌లు డెల్, ఏసర్, హెచ్‌పీ వంటి అగ్రశ్రేణి బ్రాండ్లకు చెందినవి. ఇవి ఇంటెల్ ఐ3 ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్ఎస్‌డీ స్టోరేజ్, విండోస్ 11, ఎంఎస్ ఆఫీస్ 365 వంటి ఆధునిక ఫీచర్లను కలిగి ఉన్నాయి. విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, వెబ్ డిజైనింగ్ వంటి రంగాల్లో వారు రాణించేందుకు ఇవి దోహదపడతాయని ప్రభుత్వం పేర్కొంది.

## కాంగ్రెస్ వచ్చాకే సీమ లిఫ్ట్ ఆగింది

: మంత్రి ఉత్తమ్



(మొదటిపేజీ తరువాయి)

ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు.

**అతి తెలివితో రాష్ట్రానికి భారీ నష్టం చేశారు**

రిట్ పిటిషన్‌లో కాదు, సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందన్నారు. వచ్చే విచారణకు తాను స్వయంగా హాజరవుతానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని కోర్టును కోరుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగిందన్న ఆయన గతంలో ఆగి ఉండే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదు? అని ప్రశ్నించారు. అతి తెలివితో బీర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం తెచ్చారని బీఆర్ఎస్‌పై ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.

## విద్యార్థులకు శుభవార్త

సంక్రాంతి సెలవులు ఖరారు

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. జనవరి 10 నుండి జనవరి 16 వరకు సంక్రాంతి సెలవులు అమల్లో ఉంటాయని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవుల జాబితా ప్రకారం జనవరి 15న సంక్రాంతి పండుగ ఉండగా, జనవరి 16న కనుమను ఆప్షనల్ హాలిడేగా పేర్కొన్నారు. సెలవుల అనంతరం రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు జనవరి 17న తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని హైదరాబాద్, వరంగల్ ప్రాంతీయ డైరెక్టర్లతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులను విద్యాశాఖ ఆదేశించింది. 202526 విద్యా సంవత్సరం క్యాలెండర్ ను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు

**కొత్తగా అడ్ హాక్ కమిటీలు**

**త్వరలోనే శాశ్వత కమిటీలను ఏర్పాటు**




**హైదరాబాద్, మహా:** తెలంగాణలో జనసేన పార్టీకి కొత్త ఊపిరి పోసేలా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జనసేన కమిటీలన్నిటినీ రద్దు చేస్తున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగాలకు చెందిన కమిటీలను పూర్తిగా తీసేసి, వాటి స్థానంలో తాత్కాలిక అడ్‌హాక్ కమిటీలను నియమించారు. ఈ అడ్‌హాక్ కమిటీలు మొత్తం 30 రోజుల పాటు పనిచేస్తాయి. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 వార్డులకు వెళ్లి విస్తృతంగా పర్యటిస్తారు. అక్కడ చురుకైన కార్యకర్తలను గుర్తించి, ప్రతి వార్డు నుంచి కనీసం ఐదుగురు సభ్యుల జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి సమర్పిస్తారు. ఈ నివేదికల ఆధారంగా త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించి, పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్ఠం చేయనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణతో తెలంగాణలో జనసేనకు కొత్త జోష్ వచ్చి, క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ నాయకత్వంలో పార్టీ మరింత చురుగ్గా ముందుకు సాగుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# పీఓకేను భారత్‌లో కలపాలి

## బ్రిటన్ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

**మహా:** బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ జమ్మూకశ్మీర్ అంశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పీఓకే తో పాటు జమ్మూకశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలంటూ భారత ప్రభుత్వానికి సూచనలు చేశారు. పాకిస్థాన్.. కశ్మీర్‌ను ఆక్రమించడాన్ని తాను గతంలో కూడా వ్యతిరేకించానని అన్నారు. ఎప్పటికీ దీన్ని వ్యతిరేకిస్తూనే ఉంటానని చెప్పారు.రాజస్థాన్ లోని జైపూర్‌లో జరిగిన హై టీ కార్యక్రమంలో బ్రిటన్ ఎంపీ బాబ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్‌ను పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించడమే కాక పీఓకేలోని ఉగ్రవాదాన్ని విస్తరింపజేయడం సరైన చర్య కాదని అసహనం వ్యక్తం చేశారు. అందుకే పీఓకేతో సహా జమ్మూకశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేసుకోవాలని తాను చాలాసార్లు సూచించానని స్పష్టం చేశారు. గతేడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిని బాబ్ కూడా తీవ్రంగా ఖండించారు. గత కొన్నేళ్లుగా కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగుపడుతుండటంతో అక్కడ శాంతి ఉంటుందని భావించానన్నారు. కానీ పహల్గాం ఉగ్రదాడితో మళ్లీ ఉగ్రసమస్య వెలుగు చూసిందని అన్నారు. భారత సరిహద్దుల్లో ఉగ్రవాదం పెరిగితే ఇరుదేశాల మధ్య కాల్పుల విమరణ ఒప్పందం ఉల్లంఘనకు గురయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరించారు.

# తెలంగాణలో ప్రభుత్వ విద్యావ్యవస్థ ఛిన్నాభిన్నం




## బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసేస్తే

### ఏడాది కాంగ్రెస్ పాలనలో 1500 స్కూల్స్ మూసేశారు

- విద్యార్థులను ఇబ్బంది పెడితే వాళ్ల పక్షాన ఉద్యమిస్తా
- దేశంలో నల్లజెండాలు ఎగరేసేది టెర్రరిస్టులు, నక్సలైట్లు మాత్రమే
- ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్
- అమరుల త్యాగాల స్ఫూర్తితోనే మోదీ సర్కార్ 370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మించింది

**హైదరాబాద్, మహా :** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే... కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారన్నారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం హాజరై మాట్లాడారు. ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ' యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జనమంచి గౌరీశంకర్ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్థకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ అని అన్నారు. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్ధాంతాలకే అంకితమైన నాయకుడని, ఎమర్జెన్సీ టైంలో జైలుకు పోయిన గౌరీజీ ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి అని అన్నారు. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని, క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారన్నారు. 1983 లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్య పరిచారన్నారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారుని, ఎంతో మంది విద్యార్థి నాయకులను నక్సల్స్ చంపినా.. వారి శవాలను తన భుజాలపై మోసిన గౌరీజీ... ఒక్కరు చనిపోతే.. వందల మంది ఏబీవీపీ నాయకులను తయారు చేసిన లీడర్ అని కొనియాడారు. పోస్టర్లు వేసి డేట్ వేసి ఫలానా టైంలో చంపుతామంటూ నక్సల్స్ హెచ్చరించినా సామా జగన్మోహన్ వంటి ఏబీవీపీ నాయకులెవరూ పారిపోలేదని, చంపడానికైనా, చావడానికైనా సిద్ధమని ఎదురొడ్డి నిలిచి ప్రాణ త్యాగం చేసిన నాయకులు ఏబీవీపీలో ఉన్నారన్నారు. దేశాన్ని సరిహద్దులో జవాన్లు రక్షిస్తే దేశంలో విద్యార్థి పరిషత్ నాయకులు దేశరక్షణ కోసం నిరంతరం పని చేస్తున్నారన్నారు. నక్సలైట్లు నల్ల జెండా ఎగరేస్తే వారిని ఎదిరిస్తూ జాతీయ జెండా ఎగరేసిన నాయకుడు సామ జగన్మోహన్ రెడ్డి, నక్సలైట్లు బుల్లెట్ల వర్షం కురిపించినా భారతమాతాకీ జై అంటూ... చివరి శ్వాస వదిలిన నాయకుడు సామ జగన్మోహన్ రెడ్డి అని గుర్తించారు.

ఒకనాడు గ్రామాల్లోకి, మారుమూల ప్రాంతాల్లోకి వెళ్లిన ఏబీవీపీ కార్యకర్త తిరిగి వస్తారో లేదో, నక్సల్స్ తూటాలకు బలైతారేమోనని క్షణక్షణం ఆందోళన పడ్డ క్షణాలు ఇప్పుడు లేవని, బూజుపట్టిన సిద్ధాంతం పేరుతో పేదలను, గిరిజనులను, ఏబీవీపీ కార్యకర్తలను చంపుతున్న నక్సల్స్ ను ఏరివేస్తున్న మహానాయకుడు మోదీ అని ప్రశంసించారు. ఆయన నాయకత్వంలో అమిత్ షా ఆధ్వర్యంలో 2026 మార్చి నాటికి 'నక్సల్స్ ముక్త్ భారత్' తథ్యం. భయపడే పరిస్థితే లేదన్నారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా విద్యార్థి పరిషత్ చేతులకు బుల్లెట్లు ఇచ్చి ఉంటే ఎప్పుడో వారిని అంతం చేసే వారని, కానీ గౌరీజీ ఏనాడూ విద్యార్థులకు బుల్లెట్ పాఠాలు బోధించలేదన్నారు. బ్యాలెట్ ను నమ్మకుని పనిచేయాలని నిరంతరం నూరిపోశారని, అందుకే బ్యాలెట్ నమ్ముకున్నోడు ఉన్నతంగా ఎదిగారు. బుల్లెట్ ను నమ్ముకున్నోళ్లు అంతరించిపోయారన్నారు. కశ్మీర్ లో ఆర్టికల్ 370 ను రద్దు చేయాలని కోరితే తల్లిదండ్రుల ఎదుటే పిల్లలను కట్టేసి చంపేసిన ఉగ్రవాదుల దుర్మార్గాలను మర్చిపోలేమన్నారు. దేశం కోసమే పనిచేస్తున్నామని చెప్పే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఎన్ఎస్ యూఐ, ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి సంఘాలు ఎందుకు ఆర్టికల్ 370 రద్దు కోసం ఎందుకు పోరాటాలు చేయలేదు? దేశం కోసం ఎందుకు ఉద్యమించలేదో సమాధానం చెప్పాలన్నారు. ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, జనసంఘ్ నాయకులు మాత్రమే 370 ఆర్టికల్ కోసం పోరాడారని, శ్యామాప్రసాద్ ముఖర్జీ వంటి వారు బలిదానం చేశారన్నారు. వారి త్యాగాలు వృధా పోకూడదనే మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేశారన్నారు. పార్లమెంట్ లో ఆర్టికల్ 370 రద్దు సమయంలో తానూ ఉండటంతో తన జన్మ ధన్యమైందన్నారు. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ను అనేక చిత్రహింసలు పెట్టారని, ఆమె శరీరంలో పోలీసులు కొట్టని, కరెంట్ షాక్ ఇవ్వని పార్ట్ లేదన్నారు. 80 శాతం హిందువులున్న భారత్ లో వాళ్లకు నిత్యం కొలిచే రాముడి మందిరాన్ని అయోధ్యలో నిర్మించలేకపోతున్నారని ప్రపంచమంతా హేళన చేశారన్నారు. అట్లాగే అయోధ్య రామమందిరంలో కరసేవకుల త్యాగాలు, బలిదానాలు వృధా కావొద్దని రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు.

ఈ దేశంలో ఎలాంటి సమాజం నిర్మాణం కావాలో ఒక్కసారి ఆలోచించాలని కోరిన బండి సంజయ్ ఒకనాడు ఏబీవీపీ కార్యకర్తలు గోడలపై వాల్ పోస్టర్ రాయాలంటే... కాల్చేసిన బీడీని ఇంకులో ముంచి, పాత బట్టతో జాజులో ముంచి రాసేవాళ్లమన్నారు. మా అక్క పెళ్లి టైం ఒకవైపు మాకు ఎగ్జామ్స్ ఇంకోవైపు... ఆ టైంలో కూడా కాలేజీ గోడలపై వాల్ రైటింగ్ రాసిన జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని సంజయ్ నెమరు వేసుకున్నారు. ఇప్పుడు టెక్నాలజీ పెరిగింది. నక్సలైట్ల, టెర్రరిస్టుల సమస్య లేదు. కానీ తెలంగాణ రాష్ట్రం విద్యా రంగ సమస్యలతో అల్లాడుతోందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో క్లాస్ రూముల్లో చీకటి రాజ్యమేలుతోందని, స్కూళ్లో టీచర్ లేదు. టాయిలెట్లు లేవు. బెంచ్ లు లేవు. అయినా ఈ ప్రభుత్వానికి సిగ్గు కూడా లేదన్నారు. ఒక ప్రభుత్వం విఫలమైతే ఒక ఎన్నిక పోతుంది, విద్య విఫలమైతే - ఒక తరం పోతుంది! కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో రెండు తరాలు నష్టపోయేంతగా విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైందన్నారు.

కాంగ్రెస్ ను గెలిపించిన పాపానికి వేలాది టీచర్ పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయని, స్కావెంజర్స్ లేక ఊడ్చేవాడు లేక స్కూళ్లు అల్లాడుతున్నాయన్నారు. టీచర్లు, సౌకర్యాలేక పోవడంతో 202425 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 2 వేల 81 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో మూసివేసిన 6 వేల పాఠశాలలను తెరిపిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ పని చేయకపోగా..దాదాపు 1500 స్కూల్స్ ను మూసివేశారని మండిపడ్డారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు. పోస్ట్ కార్డు కూడా ఇయ్యలే. ప్రతి విద్యార్థికి ఇంటర్నెట్, వైఫై సౌకర్యం కల్పిస్తామన్నారు. కరెంట్, నీళ్లు, సరైన తిండికి దిక్కులేక హాస్టల్ విద్యార్థులు అల్లాడుతూ ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది చనిపోతున్నా గాలికొదిలేసినోళ్లు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పడం సిగ్గు చేటు.. 18 ఏళ్లు దాటిన యువతులకు స్కూటీ ఇస్తామన్నారు. ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు టెన్త్ పాసైతే రూ.15 వేలు, ఇంటర్ చేస్తే రూ.25 వేలు, డిగ్రీ చేస్తే రూ.50 వేలు, పీజీ చేస్తే రూ.లక్ష ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాది వ్యవధిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ భర్తీ చేస్తామని చేయలేదని, ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయడం లేదని, నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, సాంపుల్ ఇంప్లిమెంటేషన్‌కే పరిమితమైందని, ప్రైవేటు సెక్టారులోని ఉద్యోగాల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మాట తప్పిందని పేర్కొన్నారు. విద్యా రంగంలో ఇన్ని సమస్యలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని మొత్తం భ్రష్టు పట్టిస్తోందని మండిపడ్డారు.

# బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన ఎంపీ డీకే అరుణ

## పనుల పురోగతి పై సమీక్ష

**హైదరాబాద్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ ఎయిమ్స అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఎయిమ్స బోర్డు మెంబర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఎయిమ్స ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్, ఎయిమ్స అకడమిక్ డీన్ నితిన్ అశోక్ జాన్, ఎయిమ్స మెడికల్ సూపరిండెంట్ మహేశ్వర్ లక్కిరెడ్డిలతో సమావేశం నిర్వహించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రసంటేషన్ ద్వారా బీబీనగర్ ఎయిమ్స్ లో జరుగుతున్న పనుల పురోగతి, అందిస్తున్న సేవలను బోర్డు సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకు వివరించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్. ఎయిమ్స లో అందిస్తున్న ఓపీ సేవలు, టెస్టుల పోగ్రెస్, పీజీ, యూజీ వైద్య విద్యార్థుల హాస్టల్ టవర్స్ నిర్మాణం,ఆడిటోరియం, వివిధ విభాగాల లాబ్స్, ఎమర్జెన్సీ బిల్డింగ్ ల పనులు ప్రణాళికబద్ధంగా టైం డెడ్ లైన్ పెట్టుకొని పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఎయిమ్స లో కొనసాగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రస్తుతం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు మెరుగుపరచడంతో పాటు, పూర్తి స్థాయి వైద్య సేవలు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా చేస్తున్న కృషికి ఎయిమ్స బోర్డు మెంబర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎయిమ్స సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందుతాయని,ఎయిమ్స లో అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో సేవలు, తక్కువ ఖర్చుతో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుతాయని అంతేకాక కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకంతో పాటు ఆరోగ్య శ్రీ సేవలు కూడా ఎయిమ్స లో అందుబాటులో ఉన్నాయని త్వరలోనే అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతాయని ఎంపీ డీకే అరుణ ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఎయిమ్స బోర్డు సభ్యులు ఎంపీ డీకే అరుణకు బీబీనగర్ ఎయిమ్స ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి, బీబీనగర్ ఎయిమ్స మెమెంటో బహుకరించారు.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వాయించాలి

## స్వచ్ఛభారత్‌లో సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్




**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం గ్రామ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని సోమవారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లో నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పెద్ద షాపూర్ గ్రామంలో చెత్తను, వ్యర్థాలను, మురుగు నీర చెట్లను శుభ్రం చేశారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దుర్గాభవాని, ఉప సర్పంచ్ తాళ్లపల్లి నందు, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ పాషా. పాంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, శ్రీధర్ బాబు, జిల్లా జగదీశ్వర్, బొద్దం కపిల్ దేవ్, ఉదయ్ గౌడ్, నర్సింహా, బొర్రా చంద్ర శేఖర్, యాదయ్య, దాసరి సత్తయ్య, లక్ష్మణ్ , మహేందర్ వార్డు సభ్యులు కృష్ణ వేణి కిషోర్,జిల్లా అంబికా శ్రీనివాస్,చంద్రకాంత్, పరమేశ్వరిపవన్, ఆనంద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**గండిపేట, మహా:** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండ,పుప్పలగూడ ఎల్ఐసి కాలనీ పార్క్ సమీపంలో ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైందని నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి తెలిపారు . సోమవారం విలేకరులకు తెలిపిన సమాచారం ప్రకారం 04.01.2026 సాయంత్రం 5 గంటల సమయంలో డయల్ 100 ద్వారా గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందటంతో పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేయగా, మృతురాలి వయస్సు సుమారు 30 నుండి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, నీలం రంగు దుస్తులు ధరించి ఉందని పోలీసులు గుర్తించారన్నారు. స్థానికులను విచారణ చేయగా ఆమె భిక్షాటన చేస్తూ జీవించే మహిళ అని గుర్తించామన్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఈ మహిళకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

# ఓటరు జాబిత తప్పలతడకగా ఉంది



**మొయినాబాద్ మహా:** మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా ఏర్పాటు చేసిన వార్డుల్లో ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని రంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ అధికారులు చేపట్టిన వార్డు విభజన ప్రక్రియ పూర్తిగా తప్పుల తడకగా ఉందని తెలిపారు. చిలుకూరు పరిధిలోని 23వ వార్డులోని ఓటరు లిస్టులో ఎక్కువ సంఖ్యలో మెయినాబాద్ రెవెన్యూ పరిధిలోని నివాసముంటున్న ఓటర్ల పేర్లు ఉన్నాయని తెలిపారు. అత్యధికులు మొయినాబాద్ కు సంబందించిన వార్డులో ఉండగా అ వార్డును చిలుకూరు పేరుమీద ఏర్పాటు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు. ఓ వార్డు పరిధిలో ఎంతవరకు ఓటర్లను చేర్చాలో కటఫ్ నిబందన ఉంటే అందుకు విరుద్ధంగా ఇష్టానుసారం వార్డుల్లో ఓటర్లను చేర్చారని మండిపడ్డారు. ఏ రెవెన్యూలో ఉండే వారిని అ రెవెన్యూకు సంబందించిన వార్డులో ఓటరుగా ఉండే విధంగా ఓటరు లీస్టు తయారుచేయాలని సూచించారు. అదే విధంగా ఏ వార్డులో ఏ రెవెన్యూకు సంబందించిన ఓటర్లు అధికంగా ఉంటే అ వార్డుకు అ రెవెన్యూ పెట్టాలని సూచించారు. 24వ వార్డులో మొయినాబాద్ గ్రామానికి చెందిన వారు అధిక సంఖ్యలో ఉన్నారని.. కానీ అధికారులు మాత్రం అ వార్డును చిలుకూరు పరిధిలోకి తీసుకువచ్చారని ఆరోపించారు. అధికారులు దీనిని సరిచూడాలని సూచించారు. అలాగే సోమవారం మెయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో పార్టీకి ఇద్దరు చొప్పున అని చెప్పిన అధికారులు సమావేశంలో ఇతర పార్టీలకు చెందిన వారిని అనుమతించారని మండిపడ్డారు. పార్టీ అధ్యక్షుడు, ఇతర ఒక సభ్యుడు మాత్రమే సమావేశంలోకి రావాలని చెప్పి ఇతర పార్టీలకు చెందిన వారిని అనుమతించడం కరెక్టు కాదని పేర్కొన్నారు. అధికారులు విటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఓటరు లీస్టును మళ్లీ నూతనంగా తయారు చేయాలని ఆయన కోరారు.




## నట్టల నివారణ మందు పంపిణీ

**ఆమనగల్లు, మహా:** తలకొండపల్లి మండలం గౌరిపల్లిలో సోమవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నట్టల నివారణతో గొర్రెలు, మేకల ఆరోగ్యం మెరుగుపడి లాభం చేకూరుస్తుందన్నారు.పశు సంపద గ్రామ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమని వాటిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. వార్డు సభ్యులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి.. రూ.10 లక్షల విరాళం

## ఆలయ కమిటీ సభ్యులకు మొదటగా రూ.5 లక్షల చెక్ అందజేసిన సుంకిరెడ్డి



**ఆమనగల్లు, మహా:** తలకొండపల్లి పర్యటనలో బాగంగా వెల్జాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి ప్రకటించిన రూ.10 లక్షలలో భాగంగా,మొదటి విడతగా రూ.5 లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అధికారికంగా అందజేశారు.,మిగతా 5 లక్షల రూపాయలను బ్రహ్మోత్సవాల సందర్భంగా అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,ఆలయాల అభివృద్ధి చేయడంమన అందరి బాధ్యత అని అన్నారు,ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక పెరిగి ప్రజల్లో భక్తి భావం పెరిగి,శాంతి సమతుల్యత వెల్లువిరుస్తాయని పేర్కొన్నారు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఇంత పెద్ద మొత్తంలో ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీ నృసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని,భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో... అయ్యగారు శ్రీనివాస మూర్తి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్,స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, అంబాజీ, నరసింహ, అంజయ్య గౌడ్, మల్లేష్, రాజు, రవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7 నుంచి తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**ఆమనగల్లు, మహా:** తలకొండపల్లి మండల కేంద్రంలో ఈ నెల 7వ తేదీ నుంచి తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ చెప్పారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంటులో ప్రథమ విజేతకు రూ.50,000, 2nd ప్రైజ్ రూ.30,000, 3rdప్రైజు రూ.20,000 నగదు షీల్డ్లను అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నీలో పాల్గొనే జట్లు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



## ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లులో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 4 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. అందులో 2 పెన్షన్, 1 ఇందిరమ్మ ఇల్లు, జీరో బిల్లు, 1 రెవిన్యూ ఫిర్యాదులు వచ్చినట్లు వివరించారు. సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపించినట్లు వివరించారు. ఎంపీఓ లక్ష్మణ్, ఏఈలు శరత్, షాలిని, అభిషేక్, తిరుపతయ్య,ఏపీఎం నీరజ, ఏపీఓ మాధవరెడ్డి పాల్గొన్నారు.

## నూతన గృహాలకు మీటర్లు విద్యుత్ కలెక్షన్ల్స ఇవ్వాలి

- ఆరు నెలలుగా విద్యుత్ కలెక్షన్లను ఆపింది ఎవరు....?
- బిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, మహా ;** గత ఆరు నెలలుగా నూతన గృహాలకు విద్యుత్ మీటర్లు కనెక్షన్లు లు ఎందుకు ఇవ్వడం లేదు కారణాలు తెలపాలని బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ నాయకులు కొన్నమొల్ల శ్రీనివాస్, మంచర్ల శ్రీనివాస్, ఆధ్వర్యంలో శంషాబాద్ లో సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ గృహాలకు మీటర్లు ఎందుకు ఇవ్వడ లేదుని . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గత ఆరు నెలల నుంచి విద్యుత్ మీటర్లు కలెక్షన్స్ ఇవ్వడంలేదు సమాధానం చెప్పాలని కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. శంషాబాద్ ను కొత్త జోన్ గా ఏర్పాటు చేశారు. శంషాబాద్ ప్రాంతంలో ఉన్నవారు కొత్త గృహాలు నిర్మించుకుంటే వారికి విద్యుత్ కలెక్షన్లు ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీని వెనుక కారణం ఎవరు స్థానిక ప్రజాప్రతినిధి హస్తము ఉండొచ్చన్నారు. శంషాబాద్ జోన్ మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని నూతన గృహాలకు విద్యుత్ మీటర్లు విద్యుత్ కలెక్షన్లను ఇవ్వాలని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు.



## అన్నదాన కార్యక్రమానికి రూ.3 లక్షల విరాళం

**ఆమనగల్లు, మహా:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెలసిన వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి చెందిన నాయకుడు వారణాసి వెంకటేశ్ రూ.3 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించే భక్తులకు అన్నదాన కార్యక్రమం కోసం విరాళాన్ని సోమవారం ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తికి అందించి తన భక్తి చాటుకున్నారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | మంగళవారం, తిరుపతి | 06-01-2026
ANN తెలుగు



# టాలీవుడ్‌లో ఒకేరోజు ఈవెంట్ల జాతర

పండగ సీజన్‌కి టాలీవుడ్‌లో సినిమాల వరద కురుస్తోంది. ఒకేసారి అయిదు సినిమాలు రిలీజ్‌కి సిద్ధమవుతుండగా, వాటి ప్రమోషన్లలోనూ పోటీ వాతావరణం నెలకొంది. జనవరి 7న ప్రత్యేక హంగామా జరగనుంది. అదే రోజు రెండు ట్రయిలర్లు, రెండు ప్రీరిలీజ్ ఈవెంట్లు ప్లాన్ చేశారు. ఇప్పటికే రాజాసాబ్, శంకర ప్రసాద్ ట్రయిలర్లు విడుదలయ్యాయి. ఇక నవీన్ పోలిశెట్టి రాజుగారు, రవితేజ భక్త మహాశయులు ట్రయిలర్లు జనవరి 7న విడుదల కానున్నాయి. సాయంత్రం 4 గంటలకు ఒక ట్రయిలర్, సాయంత్రం 6 గంటలకు మరో చిత్రం ట్రయిలర్ రానున్నాయి. అదే రోజు మెగాస్టార్ శంకర ప్రసాద్ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ జరగనుంది. ప్రభాస్ పాన్ ఇండియా సినిమా 'రాజాసాబ్' కోసం ప్రత్యేక ఈవెంట్ సెట్‌లో ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. శర్వానంద్ నారీ నారీ నడుమ మురారీ ట్రయిలర్ మాత్రం 7న వస్తుందా లేక 8న వస్తుందా అన్నది ఇంకా క్లారిటీ లేదు. ఇక జనవరి 9 నుంచి సినిమాల హడావుడి మొదలవుతుంది. అందుకే మొత్తం కంటెంట్‌ను ఆ లోపే విడుదల చేయాలని మూవీ టీమ్‌లు ప్రయత్నిస్తున్నాయి. మొత్తానికి ఒకేరోజు టాలీవుడ్‌లో ఒకవైపు ట్రయిలర్లు, మరోవైపు ఈవెంట్లతో ప్రేక్షకులకు ఎంటర్టైన్‌మెంట్ ఫుల్ డోస్ అందనుంది.



## ఛాన్సులు పోయినా సరే వెనక్కు తగ్గని జీవితం

బాలీవుడ్‌లో అగ్ర కథానాయికల్లో ఒకరైన దీపికా పదుకోన్ నేడు 39వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఇండియాలోనే పాపులర్ హీరోయిన్‌గా ఆమెకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో అత్యధిక రెమ్యునరేషన్ (రూ. 20 నుంచి 30 కోట్లు) ఒక్కో సినిమాకు అందుకునే నటిగా కొనసాగుతున్నారు. అయితే, నటిగా కెరీర్ మొదలుపెట్టిన పదిహేడేళ్లకు 'కల్కి 2898 ఏడీ' మూవీతో దీపికా పదుకోన్ తెలుగు తెరపై కనిపించారు. హీరో ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ మూవీలోని సుమతి పాత్రలో అద్భుతంగా నటించారు. అయితే, సీక్వెల్‌లో ఆమె నటించలేదు.

**ఛాన్స్ లు పోయినా సరే ఎక్కడా తగ్గన దీపిక**

పని గంటలు విషయంలో ఆమె షరతులు పెట్టారని అందుకే కల్కి2 నుంచి మేకర్స్ తొలగించారనే వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ప్రభాస్ కొత్త సినిమా స్పిరిట్ నుంచి కూడా చర్చల దశలోనే ఆమెను తప్పించారని టాక్. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆమెపై తీవ్రమైన ట్రోలింగ్‌కు దిగారు. కానీ, తను మాత్రం ఎక్కడా కూడా తిరిగి వారికి కౌంటర్ ఇవ్వలేదు. ఒక వ్యక్తి 8 గంటలకంటే ఎక్కువగా పనిచేయడం కష్టమని ఆమె పదేపదే అన్నారు. అదే మాటపై కట్టుబడుతానని బహిరంగంగా చెప్పారు. అలా ఒప్పుకున్న వారితోనే కలిసి సినిమా చేస్తానని చెప్పుకొచ్చారు. కొద్దిరోజుల తర్వాత తను చేసిన వ్యాఖ్యలను చాలామంది మేకర్స్ సమర్థించారు కూడా.. ఈ క్రమంలో తనకు కొన్ని సినిమా ఛాన్సులు కూడా పోయాయి. అయినప్పటికీ తను ఎంతమాత్రం తగ్గలేదు. అయితే, అల్లు అర్జున్ అట్లీ కాంబినేషన్ సినిమాలో దీపికా నటిస్తున్నడం విశేషం. నేడు ఆమె బర్త్‌డే సందర్భంగా ఆ చిత్ర నిర్మాణ సంస్థ ఒక పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌లలో ఒకరిగా దూసుకెళుతున్నారు దీపికా పదుకోన్. 'ఐశ్వర్య' (2006) అనే కన్నడ సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన ఈ బ్యూటీ రెండు దశాబ్దాల కెరీర్‌కి చేరువ అవుతున్నారు. కన్నడ, హిందీ, తమిళ, తెలుగు, ఇంగ్లిష్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించారామె. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే బాలీవుడ్ హీరో రణవీర్ సింగ్‌తో ఏడడుగులు వేశారు. 2018 నవంబరు 14న వీరి వివాహం జరిగింది. పెళ్లి తర్వాత కూడా దీపిక క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లను సొంతం చేసుకుని, ఔరా అని ఆశ్చర్యపరిచారామె. ఇప్పటికీ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ల జాబితాలో దీపికా పదుకోన్ పేరు టాప్ ప్లేస్‌లో ఉండటం విశేషం. పైగా పెళ్లయినప్పటికీ హిందీలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్‌గా కంటిన్యూ అవుతున్నారీ బ్యూటీ. రణ్‌వీర్–దీపిక దంపతులకు దువా పదుకోన్ సింగ్ అనే పాప ఉంది. 2024లో అమ్మగా ప్రమోషన్ పొందారు దీపిక. మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్న ఆమె సినిమాలకు కొంచెం విరామం ఇచ్చారు. ఆ తర్వాత ఎలాగూ బిజీ అవుతారని ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం ఆమె చేతిలో 'కింగ్' (వర్కింగ్ టైటిల్) అనే సినిమాతో పాటు అల్లు అర్జున్ సినిమా కూడా ఉంది.

**8గంటల పనిపై దీపికా వివరణ**

"నేనో బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మా అమ్మగారిపై మరింత గౌరవం పెరిగింది. వృత్తి జీవితాన్ని, పిల్లల పెంపకాన్ని బ్యాలెన్స్ చేయొచ్చని చాలామంది అంటుంటారు. కానీ అది చాలా కష్టమైన పని. కొత్తగా తల్లయిన వారు తిరిగి పనికి వచ్చినప్పుడు వారికి అందరూ సపోర్ట్ చేయాలి" అని దీపికా పదుకోన్ అన్నారు. సినిమా ఇండస్ట్రీలో మహిళలకు 8 గంటలు మాత్రమే పని చేసే వెసులుబాటును కల్పించాలని దీపిక కొంత కాలంగా పలు సందర్భాల్లో మాట్లాడిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మరోమారు ఈ అంశంపై ఆమె మాట్లాడుతూ– "రోజుకి 8 గంటల పని మానవ శరీరానికి, మనసుకు సరిపోతుంది. మనం ఆరోగ్యంగా ఉండి, పని చేసినప్పుడే అవుట్‌పుట్ బాగా వస్తుంది. ఒత్తిడితో పని చేస్తే సరైన ఫలితం రాకపోవచ్చు. మా ఆఫీసులో సోమవారం నుంచి శుక్రవారం వరకు మేం 8 గంటలే పని చేస్తాం. వినేవారికి బోరింగ్‌గా ఉండొచ్చు. టైమ్ అనేది మన చేతుల్లో ఉన్న ధనంతో సమానం. దీన్ని ఎవరితో, ఎప్పుడు, ఎలా స్పెండ్ చేయాలని నిర్ణయించుకునే స్వేచ్ఛ నాకు ఉండాలి. నా దృష్టిలో సక్సెస్ అంటే ఇదే. 8 గంటలు మాత్రమే పని చేయాలనే నా నిర్ణయం కరెక్టే" అని చెప్పుకొచ్చారు దీపికా పదుకోన్.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ మూవీలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్లు. ఎస్ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానుంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను రేపు (బుధవారం) గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించి, కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. "రవితేజ నుంచి వస్తోన్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిశోర్ తిరుమల తెరకెక్కించిన ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సుధాకర్ చెరుకూరి ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో విపరీతమైన క్యూరియాసిటీని పెంచింది.

ముఖ్యంగా రవితేజ ఇద్దరు భామల (ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి) మధ్య నలిగిపోయే లవ్ ట్రయాంగిల్ సన్నివేశాలు నవ్వులు పూయిస్తాయి. భీమ్స్ సంగీతం మా సినిమాకు ప్లస్ పాయింట్. ముఖ్యంగా 'వామ్మో వాయ్యో...' సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. రవితేజ మేనరిజమ్స్, స్టెప్పులు ఈ పాటను హిట్‌గా మార్చేశాయి" అని చిత్రయూనిట్ తెలిపింది.

## కమెడియన్ కెరీర్‌లో అత్యధిక భారీ బడ్జెట్ మూవీ!



హాస్యనటుడిగా కెరీర్ ప్రారంభించి, కథానాయకుడిగా అవతారమెత్తిన నటుడు సూరి. ఈయన హీరోగా నటించి విడుదలైన గరుడన్, మామన్ చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. తాజాగా సూరి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం మండాడి. ఆర్ఎస్ ఇన్ఫోటెయిన్‌మెంట్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రానికి మదిమారన్ పుహళేంది దర్శకత్వం వహిస్తున్నారు. ఇది సముద్ర తీరంలో జరిగే జాలర్ల బోటు పందేల ఇతివృత్తంతో తెరకెక్కిస్తున్న సినిమా. ఇందులో సూరి జాలరిగా నటిస్తున్నారు. ఈ పాత్ర కోసం ఆయన చాలా వర్కౌట్ చేసి పూర్తిగా మారిపోయారు. రూ.75 కోట్లతో రూపొందుతున్న మండాడి సూరి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రమని యూనిట్ సభ్యులు తెలిపారు. ఈ మూవీలోని యాక్షన్ సన్నివేశాలను అంతర్జాతీయ స్టంట్ నిపుణులతో ఫైట్ మాస్టర్ పీటర్ హెయిన్ 40 రోజులపాటు చిత్రీకరించినట్లు చెప్పారు. చిత్రంలోని బోటు ఫైట్ సన్నివేశాలు థ్రిల్లింగ్‌గా ఉంటాయన్నారు. దీనికి ప్రకాష్‌కుమార్ సంగీతం మరింత బలాన్ని చేకూర్చిందన్నారు. ఈ చిత్రాన్ని సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు యూనిట్ వర్గాలు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాయి.

## రామ్ చరణ్ బిర్యానీ పార్టీ.. బేబీ బంప్‌తో ఉపాసన..!





మెగా హీరో రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది మూవీతో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో వస్తోన్న ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజైన చికిరి చికిరి సాంగ్ సరికొత్త రికార్డులు సృష్టించింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్‌కు కాస్తా గ్యాప్ దొరికింది. దీంతో మన మెగా హీరో చెర్రీ ఫ్యామిలీతో కలిసి చిల్ అవుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మెగా హీరో రామ్ చరణ్ స్పెషల్‌గా పార్టీ చేసుకున్నారు. జపాన్ నుంచి వచ్చిన ప్రముఖ చెఫ్ ఒసావా టకమసా తయారు చేసిన బిర్యానీ ఆస్వాదించారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తన సతీమణి ఉపాసన కొణిదెలతో కలిసి ఈ పార్టీలో కనిపించారు. ఇంట్లోనే జపాన్ చెఫ్ వండిన బిర్యానీ తింటూ కనిపించారు. ఈ పార్టీలో ఉపాసన స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. రెండోసారి ప్రెగ్నెన్సీ ధరించిన ఉపాసన.. బేబీ బంప్‌తో కనిపించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఇది చూసిన మెగా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.




EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com.
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034